# ఉష ఏడుపు

ఉష పట్టి అల్లరిపిల్ల. ఇంట్లో ఒకటే ఆగం చేస్తుంటుంది. ఏ చిన్న విషయంలో కోపం వచ్చినా ఇంటికప్పు ఎగిరిపోయేట్లు గోలపెట్టి ఏడుస్తుంది. సంవత్సరాది పండగకని ఉష వాళ్ళఅమ్మ కొత్తగుడ్డలు కుట్టించింది. పండగ ఇంకా నాలుగు రోజులుఉన్నది. కొత్తగుడ్డలు చూసి ఉష చాలా మురిసిపోయింది.

"అమ్మా! అమ్మా! ఈ పూల గౌను చాలా బాగున్నది. తొందరగా నాకు తొడుగు" అని అడిగింది. అమ్మ మెల్లిగా చెప్పింది. "పండగ ఇంకా నాలుగురోజులు ఉన్నదికదా! పండగనాడు చక్కగా తలంటి పోసుకొని కట్టుకుందువు గానిలే. పెట్టెలో దాచుకో" అని.

ఉష చెప్పినమాట వినలేదు. "ఇప్పుడేతొడగాలి" అని మారాము చేసింది. అమ్మకు కోపంవచ్చింది. "అలావీలులేదు. నేను తొడగను. "పండగనాడు అందరూ కొత్తబట్టలు కట్టుకుంటారు. ఈగౌను కాస్తా ఇవాళే కట్టుకొని మాసేస్తే, ఆనాడు పాతబట్టకట్టుకుని తిరగవలసి వస్తుంది." అని చెప్పింది. అప్పటికీ ఉష వినలేదు. చేతులో ఉన్న గిలక్కాయలు నేలకేసి కొట్టింది. కాళ్లు దబదబ బాదుతూ వెళ్ళి, బల్లమీదఉన్న నాన్నగారి పుస్తకాలన్నీ క్రిందికి తోసింది. మంచంమీద పెట్టి ఉన్న దిళ్లు, దుప్పట్లు ఒకటొకటే తీసిఇల్లంతా విసిరింది. అప్పటికీ అమ్మపట్టించుకోలేదు. క్రిందబడి ఈ ప్రక్కనుంచి ఆపక్కదాకా దొర్లింది. శోకాలు పెట్టి ఏడ్చింది. ఓ, ఓ అని

**- ము. వీ. -**

పొలికేకలు పెట్టింది. ఒక్కొక్క కేకకు ఇంటికప్పు ఎగిరిపోతుందా అనిపించింది.

ఇలా ఉండగా, ఒక తమాషా జరిగింది. కొందరు కిన్నరులు-అంటే దేవతలలో ఒకజాతివారు - అలా తిరుగుతూ పోతున్నారు. వాళ్లు మనుష్యుల కంటికి కనిపించరు. పోతూఉండగా వారు ఉషఏడుపు విన్నారు. ఉష పెట్టున్న కేకలకు వాళ్ళచెవులు బద్దలయిపోయినాయి. ఒకరినొకరు చూసుకున్నారు. ఉష ఎందుకుఏడుస్తున్నదో వాళ్లు తెలుసుకున్నారు. ఉషచేస్తున్న మారాము చూసేసరికి వాళ్ళకి చాలా కోపం వచ్చింది. ఎలాగైనా ఈఅల్లరిపిల్లకు బుద్ధి వచ్చేటట్లు చేయాలని వాళ్లు అనుకున్నారు.

కిన్నరులు ఉష క్రిందపడి దొర్లుతూ, ఏడుస్తూ ఉన్నగదిలోకి మెల్లిగావచ్చారు. గదిలోని వస్తువు

PPY 26-TEL

'నా గొంతుక బాగా పుండు పడినందున నేనుమ్రింగలేక పోయాను'

కాని పెప్స్

ఉపశమనం కలిగించి పుండును మాన్పినవి






పెప్స్ బిళ్లల్లో గొంతు, రొమ్ము బాధోపశమన నివారకసారములు కలవు, మీరు పెప్సును చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప జేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

**PEPS**

పెప్స్ గొంతు, రొమ్ము బిళ్లల్లు మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కుటౌన్, మద్రాసు-3.

# ★ ఉష ఏడుపు ★

లన్నీ అల్లరిచిల్లరగా పడిఉన్నాయి. తెల్లటిపక్కదుప్పట్లు నేలమీద పడి ఉన్నాయి. వాటిని ఇష్టం వచ్చినట్లు మాపుతూ, ఉష ఏడుస్తూ రాగాలు తీస్తున్నది. చీది, వాటికి తుడుస్తున్నది.

కిన్నరులు సరేఅంటేసరే అనుకున్నారు. అందరూ కలిసి ఉషను తల ఒకరు చేతులు ఒకరు, కాళ్లు ఒకరు ఇలా పట్టుకున్నారు. ఉష వాళ్ళని చూసింది. చూసి ఆశ్చర్యపోయింది. వాళ్లు తన్ను ఎక్కడికి తీసుకుపోతారో అని భయపడింది. పెద్దగా అరవాలనుకున్నది. కాని అరవలేకపోయింది.

చూస్తూ చూస్తూ ఉండగానే వాళ్ళయిల్లు మాయమై పోయింది. భయంతో కళ్లు మూసుకున్నది. మళ్ళీ కళ్లుతెరిచేసరికి ఉష ఒకకొత్త ఇంట్లోఉన్నది. చుట్టూ చూసింది. ఎవరూలేరు. కిన్నరులు దూరంగా ఇంటి వెలుపల నిలబడి తమాషాచూస్తున్నారు. అప్పుడు ఉషకు తాను ఏడుస్తున్నట్లు గుర్తువచ్చింది. తనను అనవసరంగా కదిలించినందుకు వాళ్లమీద కోపం వచ్చింది. ఆ కచ్చతో మళ్లీ ఏడుపుఆరంభించింది. ఓ, ఓ అని అరవటం మొదలు పెట్టింది. అలా అరిచిందోలేదో పైకప్పుమీగినుంచి నాలుగు పెంకులుఎగిరి ఉషచుట్టూపడినాయి. ఉష అరవటం ఆపలేదు. మళ్లీ అరిచింది. మళ్ళీ నాలుగు పెంకులు ఎగిరి కింద పడినాయి. ఇలా ఉష ఏడుస్తూ బిగ్గరగా అరిచినప్పుడల్లా కప్పుపెంకులు ఎగిరి కిందపడటం ఆరంభించినాయి. అవికనక తన నెత్తినే పడితే...! అయినా ఉష ఏడుపుఆపలేదు. కిన్నరులు బయట నిలబడి ఈతమాషాచూస్తూ పకపకనవ్వుతున్నారు.

కొంచెంసేపటిలో ఆ ఇల్లుకప్పు మొత్తం ఎగిరిపోయింది. చివరికి ఒకపెంకు ఉష మోకాటి పైన పడి కొంచెం దెబ్బతగిలింది కూడా. కిన్నరులు గబగబ వచ్చి "బలేబలే: ఏడ్చి, ఏడ్చి, ఒకఇంటి కప్పుకప్పూ ఎగరగొట్టేశావే. చాలా తమాషాగా ఉన్నది. రా! రా! ఇంకోఇల్లు ఎగరగొట్టుదువుకాని" అంటూ ఉషను ఇంకోఇంటికి తీసుకెళ్ళారు.

ఈసారి పెంకులు క్రింద పడ్డప్పుడల్లా చిన్నచిన్న దెబ్బలు తగలటం ఆరంభించినాయి ఉషకు భయంవేసింది — ఇంకా గట్టి దెబ్బలు తగులుతాయేమోనని. ఏడుపు ఆపివేసింది. కిన్నరులవంక చూచి, "ఇక ఏడవను. నన్ను మా ఇంటికి తీసుకుపొండి." అని బతిమిలాడింది. కిన్నరులు నవ్వుకున్నారు. "అలాకాదు. నీవు ఏడుస్తుంటే, ఇంటి పెంకులు పడుతుంటే మాకు చాలా తమాషాగా ఉంది. ఎలాగైనా ఇంకో ఇంటికప్పుకూడా ఎగురగొట్టమ్మా" అని ఎగతాళిగా అన్నారు.

వాళ్లు తన్ను ఎగతాళి చేస్తున్నందుకు కోపంవచ్చింది ఉషకు. "మీరుఇలాగే ఎగతాళి చెయ్యండి. నాకుకోపంవస్తే ఏడుస్తాను." అంది. కిన్నరులు చెప్పారు. "నిన్ను ఏడవమనేగా మేము చెప్పిందికూడా. కోపంవస్తే వచ్చిందిలే చూద్దాం. కోపంవస్తే ఏంచేస్తావో"

ఉషకు చాలా కోపంవచ్చింది. పెద్దగా అరిచి ఏడుపు మొదలు పెట్టింది. దానితో పైనుంచి మరి నాలుగుపెంకులు-ఈసారి మీద పడినాయి. ఉషకు భయంవేసింది. "ఈసారి ఎంతకోపం వచ్చినాసరే ఏడవనుగాక ఏడవను" అనుకున్నది. కిన్నరులతో ఆమాటే చెప్పింది. ఉష ఇకమీదట మంచిపిల్ల అవుతుందని వాళ్ళకునమ్మకం కుదిరింది. అందుచేత వాళ్లు ఉషను అలాగే తెచ్చి ఇంటివద్ద దింపివేశారు.

ఉష అమ్మ వంటింట్లోపనిపూర్తి చేసుకొని తిరిగివచ్చేసరికి ఉష గదిలో కిందపడుకొని నిద్రపోతున్నది. అమ్మ ఉషను చూచి "ఏడ్చి ఏడ్చి నిద్రపోయింది." అనుకున్నది. లేపి, మొగం కడిగింది. కడుగుతుండగా ఉష అమ్మతో చెప్పింది. "అమ్మా, ఇకమీద నేను ఎప్పుడూ ఏడవనే" అని.

సంవత్సరాది పండగ వచ్చింది. ఉష చక్కగా కొత్తగాను వేసుకున్నది. మధ్యాహ్నం అమ్మ చేసిన పిండివంటలు తిన్నది. ఇంకా కావాలని అడిగింది, అమ్మ "ఎక్కువగా తింటే కడుపులోనొప్పివస్తుంది. తినకూడద"ని చెప్పింది. ఉషకు కోపంవచ్చింది. మామూలుగా ఏడవబోయింది. పెద్దగాఅరుద్దామని నోరుతెరిచింది. కాని కిన్నరులుగుర్తు వచ్చారు మళ్లా ఆఇళ్లకుతీసుకువెళ్తారేమోనని భయంవేసింది. ఏడుపు ఆపుకొని, నోరుమూసేసింది. ఉష ఏడవకుండా ఉన్నందుకు అమ్మ చాలా ఆశ్చర్యపోయింది.

"ఇదుగో ఇదితీసుకునిపో, ఇక అడగబోకు" అని ఇంకా కొంచెం పెట్టింది. అది తీసుకొని, ఉష ఆడుకోవటానికి పోయింది. ★

(ఆంగ్లకథ ననుసరించి)